ఆంధ్రభూమి వివిధ వాఙ్మయపుటలు

ఆదివారం 4-4-1971

పెద్దన కావ్య సౌరభము-ముకుంద విలాసము

తెలంగాణ సంస్థానములు దేసిన భాషా సేవ యనితరమైనది. ఆ యా యి సంస్థానములందు గద్వాల కొక విశిష్టత గలదు 'విద్వదద్వాల' యను పేర ప్రఖ్యాతమైనది. ఉద్దండులైన కవులీ సంస్థానమున వెలిగినారు. తారాంధ్రభాషా యోవ నమూల్య కావ్యాభరణముల నందించిరి.

అట్టి విద్వదద్వాలాస్థానకవివుంగవుడు 'కాణాదం పెద్దన'. తన కాలమునాడు నృపవ్యవహారములందేమి కవి బృందమునందేమి పెద్దనయై సర్వశిరోధార్యుడై నాడు జిలిబిలి పలుకులతో విజయ విలాసమును సరస సంభావణా విధానమున మనుచరిత్రమును భాషా కాఠిన్యమున వసు చరిత్రమును లోలిన 'భ దావరణయ' మను రామాంతరముగల ముకుంద విలాస' మను కావ్యమును విరచించినాడు తత్కవి కృతులందు నది సర్వవిధముల శ్రేష్ఠతమమైనది

ఏతద్గ్రంథమును రచించుటకు పూర్వము యిక్కవి 'పంచవర్గీయ చిత కృతి'-'భోజదేవుపుణికి'-శ్రీ శేషశైలేశలీల-మత్స్య పురాణము' మొదలగు కృతుల రచించియుండెను తత్కవివంశము పండిత వంశము తండ తిమ్మనార్యుడు. నందవర పురాన్వయుడు కాణాదవంశీయుడు ఆశ్వలాయన సుతుడు ఆ తేయ సగోత్రుడు. వేదశాస్త్రపురాణ వివిధ మర్మజ్ఞుడు పరచక్రవర్తి కవిత్వ పటిష్ఠుడు

ఎఱ్ఱన యుగము సాహిత్యమున నొక స్థూతనత్వము నాపాదించుకొన్నది అనంతర యుగళములపై యీ యుగ ప్రభావము శతధా ప్రసరించినది ఈ యుగము తర్వాత కవుల బృందములను వశించి అనుసరించి అనుకరించి అనువదించుకొని తరించి నంతనెచ్చెలరాయు ము ఖ్యముగా మను చరిత్రమునకు వసు చరిత్రమునకు పిల్ల కావ్యములు బయలుదేరినవి. పెద్దనార్యుని ముకుంద విలాసము పూర్వపబంధములు చాలా వరకు తీర్దిదుకొన్నది. దీనిని వసుచరిత్రమునకు కొంతవరకు ననుకృతి యనవచ్చును అని విల్లకావ్యమని గట్టిగా చెప్పుట పొసగదు. తాత తండ్రుల గుణములు చిన్నారి మనుమలలో గుణాంచునవి యిప్పుడున సరిపెట్టకొనవలయును వసు చరిత్రము ననుసరించెననుటకు నుదాహృతి యొకటి యనువదింతును.

వసురచిత-257

సీ॥ ఈరాల బోరాడు హేరాళము జబాది
యీరాల నిడుచక్కి వేగవలయ
నాకాసనేకాల మదరుదెనియ తాన
లాకాన నేర్పున నరుగవలయు
నీవంక నేవంక నెనసిన తురంగాలు
నీ వంకఁ బూఁదెప్ప నీదవలయు
కామూల నునుమూల కామిత్తముల చరు
లామూలముగఁ దీవ లంటవలయు
నధిపఁ యిది మానికపుఁగోన యది
లతాంత
రణము పొరువ యిది కప్పురంపుటనది
చప్పరంబుల యది కాంత నిదనమచు
నరవతికి దెల్ప నరగుచో నర్మనఖుఁడు
ఇట నర్మనఖుఁడుఁ దెల్ప నరిగినాడు నిర
వతి. ఈపద్యేదముగా ముకుంద విలాస
మున విది, గలదు. ఇందు వసపాలకులు
దెల్ప నరిగినాడు వసమాలి కాని భట్టు
మూర్తికంటే క్లిష్టత నాపాదించుకొన్నాడు.

సీ॥ ఈదారిఁబోరాడు కేదారకోదార
నాదారతము వీరుఁ జనగవలయు
నీసారువుల సారెకాసార పాసార
కూసార తటగజుల్ జూనవలయు
నీ వాకలో పీక హేవాక యాకాక
నానాకలన లెక్కి బోవవలయు
నీకెరి నిటఁజేరి శ్రీకారి కోకారి
పాకారి శిలవిల్లఁ బార్శికవలయు

గీ॥ శిశినగమిది పలిత కంకేసగము
కూటపాళియిది రకి కూటపాళి
యనుచు వసధరులెరిగించి రవుడు
హారికి

శ॥ వసపాళి మార్గాళి పాళి దేలి
[ముకుందవిలాసము]

ధారా విషయమున రచనాతిశాయి సౌందర్యమున పెద్దనపద్యము పెదవపలె ఈ విధముగా విదుంచి చూచిన నింకను నుదాహృతులఁ జూపవచ్చును. అనుకరణ గుణము కవికి యున్నను నతని కాగ్రాధలో నది మూతనమై స్వపతిభావిడీకి తప్పై హృదయంగమమగును ఇదియొక శిల్పమి యనవచ్చును. అనుకరణమన్నది అభినందనీయము. కవికా నుందరి కదియొక సాంతాలంకారము. పెద్దన వసుకాంతేలకు పోతన. నూరన, రామభద్రుడు మొదలగువారి వనుకరించినట్లు

వెన్నెలలో

మొలకలెత్తెడు మద్దుమోము వాడు
పలవుఁ బల్కెడు వాడు చెలువమొ
నమ్మతంపు
తావి కిమ్మైన కమ్మోవి వాడు
కలికి కన్నుల వాడు మలచి తీర్చిన
తీవి
గగనెన రొమ్ము పొంకమ్ము వాడు
మరుని మీరిన వాడు మరకతమ్ముల
కన్న
మినమినల్ గనుమేని మెరుగువాడు
సొంపుఁ గలవాడు చల్లనిమూర్తి వాడు
నెనరుఁ గలవాడు నేర్పుల దనరువాడు
మేలుఁ గలవాడు ముట్టగ మేలు వాడు
మాదవుండు నమ్మితోం మాదవుండు

[3-18

చేమకూర వాని యడుగు జాడలలో పోతన్నగారి లాలిత్య సౌరభమును చేరి పలికిన పలుకులిని పద్యము సంగింతటను మాధవుని చిరనవ్వు వెన్నెలలు చిందినవి "తావి కిమ్మైన కమ్మోవి కాంతులు-మినమినల్ గనుమేని మెరుగులు కలిగి కావ్యమునే కమనీయ మొనర్చినవి మరియొక చోట మదన శతమూర్తియైన యదు వంశ చక్రవర్తిని హృదయమానందతోలికల మాగ పరవశించి వర్ణిస్తాడు కనులకు కడిసాడు. కీర్తి సౌధాలు కట్టించుకుంటాడు

సీ॥ వసుదేవ చిరభాగ్య భానవా సారంబు
నంద యశోదాసీమంత పుణ్య జీవనంబు
బలదేవ సుకృత సంబంధ సీమ
రమ్య బృందావనారామ కేళి పికంబు
కంసాది కులతమః కరిమరిచి (ల)
రుక్మిణి ముఖ పయోరుహ సరోవర
హంస
శుకవాక్య మాణిక్య సూతనరణి
యాదవ నగరపేలు మేలునయానగరము
భూజనమునకు బహుసౌఖ్య భాజనముగ
మదన శతమూర్తి వల్లవీ మాన వస్తు
చౌర్య విన్యాస్తి యదువంశ చక్రవర్తి
భావ బంధమునకు వద్య గమనమునకు
పుట్టి యిచ్చోట కానవగును యదు వంశ
చక్రవర్తి వసుదేవుని చిర భాగ్య భానవా
సారమట. దేవకీదేవి పుణ్యముల జీవన
చిట బృందావనారామమందు గొంతత్తి
కిమ్మగా గోవమ్మలు దెందములు విన్పి
కూడియాడ-పాడు కేళి పికమట. ఇంత
చల్లని దేవుడే కంసాది దుష్టతమమ్మునకు
బరవరీచి యోడాడు అట్టి దేవుడే తదు
పరి రుక్మిణి వదనాన్ని చూచుకొని గళం
మరుస్తాడు (ముఖ పయోరుహ సరో
రంలో హంసలా విహరిస్తాడు) అట్టి
దేవుడు. సర్వ స్వసికరే, శుక వాక్య
మాణిక్య సూతకరణి భూజనమ్మునకు
బహు సౌఖ్య భాజనుడై మేలు నయాన
యానగర మేలుతాడు

"యానగరమేలు మేలునయానగరము"

ఈ పాదాన్ని యానగరమేలు- మేలు నయానఁ- గరము అని విడదీసికోవాలి పదబంధంలో యమకము తొంగిచూస్తుంది భూజనమ్మునకు బహుసౌఖ్య భాజనమ్ము

ఇదియు యెదకు తట్టకపోదు ఈ పద్యం లోని సారము. జీవనము-సీమ-వలము-వికము-మరిచి-పయోరుహము-సరోవరము హంస శుక వాక్యములు- నగరము - మదనుడు-వల్లవీ జనము-యదువంశ చక్రవర్తి వీనికి గల సంబంధము పోల్చి చూడు కొన్న కవి భావన మధురమయమని మన మనుకోక తప్పదేమో.

కారి చిన్నాంయిడుగురీతని రసవతర కవితా రస ప్రవాహములో శిరమస్నాన ములెనని మధురాతి మధురముగా అ యదుగులను వర్ణింపాడు. మింటి అలలకు ఆ యదుగులు తలలుగ తొలి నుల్ల సిలినవట

సీ॥ ఇవి గదా! దుఃఖ కైదువ నంకు రవ తమ్మ
కంటి బాల్గిరల కొక్కనములయ్యె
ఇవి గదా! ముప్పేల్పు దిక్కనొకర వాకి
దరిరేక రంగ పాత్రంబులయ్యె
ఇవి గదా! బాలనెల్ తవర రాజు రాంగి
గడును గుబ్బలకు పెంపొరపులయ్యె
ఇవి గదా! తెలి మావు రోతు నంటు పిసాళి
దొడ నెఱ్ఱఁబవళించు నొడయలయ్యె

గీ॥ ఇవి గదా! యింటి తెరగంటి యింటి విందు
దంట దలనంటి వలిగుంటి గెంటు పిందు
జుట్టులకు తలులుగ నుల్లసిల్లెడి స్త్రీ

(మిగతా 4వ పేజీలో)

సాంబశివానందలహరి

—పోతుకూచి సాంబశివరావు

రాతిరి యిల్లుచేరనిను రక్తిని భక్తిని కొల్చుకాంత నీ
కెతలుమెచ్చు పాతకులు కయ్యము వియ్యముచేయు మిత్రుడన్
శీతలమందు వెచ్చయును చీయన, నిగ్రహశక్తి యు క్రియున్
కోతల నుంచి పంటలను నీతుల సత్యములేక బాధరా

భార్యకు జబు . పిల్లలను పాలనచేసేది వారులేరు. ఏ
కార్యము పూనినా నగముకాదు, కలంచు అనేక విఘ్నములే
క్రౌర్యముతోడ కష్టములు కొల్లలుగా మెడపట్టె, యింటిలో
చర్యల పిచ్చిఖాడి రససంగమ గోలలు చావుకోరడే

ఎందుకు నిన్నుచూడ మదిగెంతును పొంగును రాగవాహినె
ఎందుకు నిన్నుదల్చ మది ఎంతయు సంతస మందినింద నీ
వెందుకు నాకు నిత్యమును వెన్నున నీడను వోలెవత్తులే
ముంది! లలామ! నీకనుల మోహన చేష్టల బందినైతిగా.

ఆరయ జీవితాన కలవా సుఖదుఃఖ తరంగముల్, సదా
కోరికలున్న మానసము కూర్చెడి భావనమూహమేకదా,
కోరికలే జయించ నమకూడదే తాత్విక భవ్యసిద్ధి ఆ
పారము దాటగా భవము పండదె నిండదె దివ్యశోభతో.

ఎవ్వడు సంస్కరింపబడు ఈప్సిత సిద్ధికి. ఏడు కొండలం
దెవ్వడు వాసముండు, జగమెవ్వడు పాలనచేయు ప్రీతితో
ఎవ్వడు శక్తి భక్తులకు నేత్రములందున వెంకటేశుడె
ఎవ్వడు వెల్గునాతనిని. ఈశ్వరునే శరణంబు వేడెదన్.

రాముడు బాణమున్ పదిలె రాక్షసి తాటకిచూచి, ఆమెపై
భీమ పరాక్రమంబే శరము లోయనవిలి ఎదిరె గదనన్
గనే మొహరించి దూసి ఒడలన్ క్షణముండక చంపెరక్కసిన్

పండగరోజు పొద్దుననె వక్కలలేచి, తలంటులాడి గో
రెంధను వెచ్చజొంది. వెలిగె తనువున్ సరికొత్త వస్త్రముల్
నిండుగనింప, పీటనలు-నిష్ఠురే పెదలు సీకు, కాని ని
గుండెల మంటలన్ రగులు ఘోషలు మాన్పెడి వారలవ్వలే

ఎన్ని దినాలు పోయినవి ఏమిటి యిచ్చెను చూడబోవగా
కన్నుల కాయలే మిగిలె, కాయము మారెను తూట్లజల్లడై
మిన్ను వెలుంగు తారకల మేలిమి ఆశలునిండె జీవికన్
భిన్న దురూహ్య కష్టముల భేలన దన్సితి కాపుషీశ్వరా.

ఏప్రిల్ ఫస్ట్

ప్రదిన్నర అయింది ఆఫీసు స్టాఫ్ అంతా వచ్చింది ఎవరి సీట్లల్లో వాళ్ళు కూర్చున్నారు అప్పుడే లోపలి కడుగు పెట్టిన ఆఫీసరు శేఖరుకు అందరూ వినయపూర్వకంగా నమస్కారాలందజేశారు శేఖర్ తన గదిలో కెళ్ళాడు రోజూ తన ఇంటే ముందుగా వచ్చే తన సెనో మూర్తి సీటు ఖాళీగా ఉంది "అతనికీరోజు ఏదైనా పనిపడిందేమో" ననుకొని, తన సీటు కూర్చొని బెల్ మీదున్న స్విచ్ తిరిగేయడం మొదలు పెట్టాడు

టెలిఫోన్ మ్రోగింది రిసీవర్ అందుకొని "శేఖర్ స్పీకింగ్" అన్నాడు

"గుడ్‌మార్నింగ్ సార్! నేను మూర్తి పెందురు" అంది అవతలి కంఠం

"మూర్తి యింకా రాలేదు"

"అవునండీ! మూర్తికి యిక్కడ జరిగిన యాక్సిడెంట్‌లో దెబ్బలు తగిలాయ్ అతన్ని హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు మీకీ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇంతేనండీ!" అగిపోయిందవతలి కంఠం.

ఏ హాస్పిటల్‌కు అని అడగకోయే లోపలే రిసీవరును క్రెడిల్‌మీద పెట్టిన శబ్దం వినిపించింది.

"అయ్యో! పాపం బంధువు లెవరూ దగ్గరలో లేనివాడు ఎలాగైనా తలుసుకొని అతనికెలా వుందో వెళ్ళిచూడాలి" అనుకొని తన గదిలోంచి విసురుగా బయటికొచ్చాడు శేఖర్ బయటికొచ్చినట్టు స్ట్రింగ్ దోర్ తెలియజేయగానే నవ్వులు మాటలు ఆగిపోయాయి బుదిమంతులా ఎవరి పనిలో వారు మునిగిపోవడం చూసి లోలోపల నవ్వుకున్నాడు శేఖర్.

ఆలస్యమెందని హడావిడిగా ప్రవేశించబోయిన మూర్తిని చూసి ఆశ్చర్యంలో మునిగిపోయాడు శేఖర్ తనలోతనుకునే

టెలిఫోన్ చేసినదెవరు!

మూర్తిని పిలిచాడు దోషిలావచ్చి నిలబడ్డాడు మూర్తి ఆఫీసర్ అక్కడపోయినా తన ఆలస్యానికి కారణం చెప్పాలనుకుని ఆఫీసర్ వైపు చూశాడు

"ఎందుకింత ఆలస్యమైంది! ఆలస్యానికి రియల్ ఇంటిమేషన్ యిచ్చావా" అని కోపంగా అడుగుతున్నట్టనిపించింది మూర్తికి

"సారీసార్! యీరోజు ఏప్రిల్ ఫస్ట్ అని తలియక ఏప్రిల్‌ఫూల్ నయ్యాను ఇదయమే నాకొక టెలిగ్రాం వచ్చింది సార్ పదిగంటల టెయిన్‌కొనున్నాను స్టేషన్‌కురా అని బాల్యమిత్రుడు వస్తున్నాడుకదా వాన్ని రిసీవ్‌చేసుకొని ఆ తరువాత ఆఫీసుకొచ్చి సెలవు పెడదామనుకున్నానండీ తొమ్మిదిగంటలకే స్టేషన్ కెళ్ళాను. పదిగంటలకు రైలొచ్చింది నత కంపార్టుమెంటూ వెదికాను కనబడలేదు రాలేదని నిరాశగా అడుగులు ముందుకువేశాను స్కూళ్ళకు వెళ్తున్న పిల్లలు దారివెంటా నిరాను పొక్కాలమీద చిల్లుకుంటూ గంతులేసుకుంటూ 'ఏప్రిల్ ఫూల్' అని కేకలువేస్తున్నారు. అప్పుడు గుర్తుకొచ్చిందిసార్ నన్నెవరో ఫూల్ చేయాలని అలా చెలిగాం ఇచ్చి ఇంటారనుకున్నాను చెమయిందని హోటల్‌లో భోజనం చేయకుండా డైరెక్టుగా వచ్చేశానండీ!" అని తలవంచుకు నిలబడ్డాడు మూర్తి.

శేఖర్‌కు అర్థంకాలేదు. ఎవరో తననుకూడా ఉదయమే ఫూల్నిచేశారు

దము శ్రీనివాసబాబు

తననెవరో మూర్తికి తెలిసినవాడేనేమో, ఇంతకూ మనిషుడే అని తనలోతాను నవ్వుకొని లిటర్ డ్రిట్‌దేసి మూర్తివెళ్ళిపోగానే మనసును గతానికి మళ్లించాడు

* * *

కాలేజీలో చదువుతున్న రోజులవి. ఆ రోజు సాయంత్రం కాలేజీనుంచి చాలా ఆలస్యంగా వచ్చాడు బస్‌స్టాప్‌కు మామూలుగా సాయంత్రంపూట చాలా రద్దీగా వుంటుంది కోతీ బస్సులన్నీ క్యూలతో నిండివుంటాయి ఆరోజు అలాగేవుంది. క్యూలో నిలబడితే కనీసం గంటా గంటన్నర పడుతుంది బస్సుదొరకడానికి. పుట్‌బోర్డుమీద పెట్టాడు. ఎలాగైతేనేం బస్సులో ప్రవేశించాడు దురుకుగా. ఎదురుగావున్నవ్యక్తి కెవరికో తన దేహంలోని వస్త్రాలు తిగిలాయి వెంటనే తలెత్తి చూశాడు. ఒకమ్మాయి. ఆ అమ్మాయి దేహంలోని వస్త్రాలు కిందపడ్డాయ్.

"సారీ మేడమ్!" అన్నాడు కిందికివంగాడు వస్త్రాలందివ్వడానికి.

"పరవాలేదండి" మెల్లగా అని అందిన వస్త్రాలను తీసుకుంది.

ఆ మరుటి రోజునుంచీ బస్సెక్కుతూనే కళ్ళు అమెకొసమే వెదికేవి. తను చూసే సమయానికి ఆమెకూడా చూసేది ఇద్దరూ నవ్వుకునేవాళ్ళు కళ్ళతోనేమాట్లాడుకునే వాళ్ళు.

ఇకమిగిలింది మామూలే! పరిచయం రోజురోజుకూ పెరిగింది చివరికి ప్రణయంగా మారింది పరిచయం

ప్రివిలేజెస్ హాలిడేస్ ఇవ్వడంవల్ల అప్పుడప్పుడు కలుసుకుంటుండేవాడు వసుంధరను మార్చినెల మూడవవారాంతానికి పరీక్షలెపోయాయి ఏ ప్లాన్ వస్తోంది వసుంధరను 'ఏప్రిల్‌ఫూల్' దేని ఏడిపిదామనుకున్నాడు

ఆరోజు సాయంత్రం పార్కులో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారిద్దరూ.

"వసూ! రేపు మనిద్దరం కలిసి సినిమాకెళ్దాం ఆర్. కె. 70"లో "పేర్ యాగిల్స్ డేర్" తప్పకుండా వస్తావుకదూ! ధియేటరి దగ్గర నీకోసం వెయిట్ చేస్తుంటాను" అన్నాడు శేఖర్.

"ఓయస్ తప్పకుండా వస్తాను. అలవాటు ప్రకారం మీరే మరచిపోతారేమో! అలాంటిదేమీ ఉండకూడదు" అంది వసుంధర నవ్వుతూ.

రేపేలాగూ ఏడుస్తుందిలే అనిలోలోపల నవ్వుకుంటున్నాడు శేఖర్ వసుంధర కూడ నవ్వుతోంది.

"మీనంగతి నాకుతెలిసిందిలే" అన్నటు చూస్తున్నాయి వసుంధర కళ్ళు విజయంగా.

ఇద్దరూ నవ్వుకుంటూనే విడిపోయారు.

ఇంటికి వచ్చిన శేఖర్‌కు ఆరాతికలలో- "వసు" థియేటర్ దగ్గరికొచ్చి, ఎంతోసేపు తనకొసం వెయిట్ చేసింది. తను రాకపోయేటప్పటికి కోపంతో వెళ్ళిపోయింది మరుసటిరోజు సాయంత్రం పార్కులో మాట్లాడకుండా కూర్చుంది. వసుంధర ముఖంచూసి తాను గతుక్కుమన్నాడు. ఏప్రిల్ ఫూల్ దేనినందుకు తమించ మందామనుకున్న తనకేమీ దిక్కుతోచలేదు

నిజంగా దిక్కుతోచక కలవంతటితో కరిగించేశాడు

ఆవరుసటిరోజు సాయంత్రం 'ఆర్. కె 70' కి వెళ్ళలేదు వసుంధరవచ్చి నిరుత్సాహంతో వెళ్ళిపోయి వుంటుందేమో ననుకుంటున్నాడు.

రెండవ తేదీ సాయంత్రం పార్కుకెళ్ళాడు శేఖర్ వసుంధర ముందుగానే దప్పేసి నల్లయింది

సీరియస్‌గా ముఖంపెట్టి రానిశోమ నటిసూ "వసూ! నిన్న నిశోసం ఎంత సేపు వెయిట్ చేశానసుకున్నావ్! బుకింగ్ క్లోజ్ అయేతదాకా వెయిట్‌చేసి, నీవు రాకపోయే సరికి నిరుత్సాహంతో యింటికి వచ్చేశాను" అన్నాడు అదే పొజితో

ఒక వేళ వసుంధర థియేటర్ కెళ్ళి వుంటే ఏం సమాధానమినుండో. తప్పించుకోడానికేమిటా ఉపాయం అని ఆలోచిస్తున్నాడు

వసు చిరనవ్వుతూనే "బయల్దేరాం నండీ! అంతలోనే మా వక్కింటావిడ పేరంటానికి రమ్మని బలవంతంచేసింది. కాదనలేక సినిమాకు రాలేక పోయాను.

(మిగతా 4వ పేజీలో)

mcm/pb/37a Tel

ఉల్లాసకరమైన తాజా రుచిని అనుభవించండి
మీ దాహమును తీర్చుకోండి!

గోల్డ్ స్పాట్ యొక్క రుచి అపురూపమైనది. దానిని త్రాగుట వలన ఎంత మజా వస్తుంది! దాని మధురమైన తాజా రుచిని ఆనందించండి. పర్వతములలోని సెల ఏరుల చల్లని నీటి తాజాదనము గల ఈ పానీయమును త్రాగి సాటిలేని ఆనందమును పొందండి.

మజా మజాగా ఉండండి... గోల్డ్ స్పాట్ త్రాగండి!

పెద్దన కావ్య సౌరభము - ముకుంద విలాసము

(8వ పేజీ తరువాయి)

తునగి నగు శౌరి చిన్నారి యరుగుల
మదు (1-151)

కంద రచనా విధానమందు నీ కవి దండదేవేసిన రేయి మధురమాకందిమిలై దర్శనమిచ్చును (1) పోతన్న కందములు యందములు చందములు నొకటో నందుకొనును (2) జేమకూర జాని జేవయు ముదిరి కనిపించును, వలపించును

కం॥ (1) రాజుల నమన్న దేశవి రాజుల నిందాది దిగదిరాజులనతిమో
రాజుల గెలిచి నతులుగా, రాజుల హరి యీ విభుండే రాజులెనగన్

(2) అమ్మమ్మ తాపి యమ్మరు, నమ్మమ్మగ జాలు; మోవి యమ్మ దురనిపా
కమ్మలెదబలుకుటీవి పికమ్ము కరులు నిరులు జేటికమ్ము గజింపన్

ఆ॥వె॥ (2) మిన్నువెన్నుదన్నువతి గొను, మించుమించుమించు మెలత మేను
తూపు రూపు జూపు నేవున జెలి చూపు, మావి మోవి తీవి మగువమోవి

ఇటని దశావతార కందాలు కవితా కన్యక కందాలు పొందితీ సౌందర్యము నెక్కు ప్రత్యక్షోదాహరణములు శబ్దవైచిత్రి శతధా కవిపిస్తుంది ఉదాహరణలుగా ముందవతార కందాలను గందాము.

నృసింహావతారము:-

లోకావనమును దితినుత
పాకావనమును మదింపి పొదువగలినా
నీకేవరి చి తాశ్రితి
నీకే నరి! శౌరి! ధనుజ నికర విదారీ!

కూర్మావతారము:-

కాపేటిదొనదరువన దాపేటి నువర్వ్య
కోటి తద్గిరి భరముం
కాపేటి కనుచు జూనవ దాపేటిదవ
యుగుచు నూటి దైవ కిరీటి!

సౌగతావతారము:-

అగమ జాగమతంబుల, నాగమతం
బాయె విశదనురీ చేత
సౌగత హరణము జూనవె సౌగత తను
భరణమునను సర్వేశహరీ!

దశావతారములందు మత్స్య-కూర్మ-వరాహ-నృసింహా-త్రివిక్రమ-భృగురామ రామ-బలరామ-సౌగత-కృష్ణ అవతారములు వర్ణించబడినవి అంత్యానుప్రాసాది శబ్దాలంకారములు కవివితంసుడు కైతల కన్నియకు నలంకారములుగా వరవిల్లి జేసినారు

వెలదు విద్యమందున్నాడ లంయోగత సౌందర్యము పెదన (ము విలాసము) పద్య మంతంత గోదరించకున్ననుగమవ విధానము కవనీయముగనే నున్నది

కం॥ అట దవి కాంచె కృష్ణుడు నలోంత
రటనట కూట జటికా
చటుల వజాదిని ఘటిత సౌర నగద్యు
వకారికావరి
శటుల వటుత్రమీ రిమ దుపాంత
విమాన మరుత్వమాంబమున్
కటు దశినీ పలత్సుమదరాజము దైవత
కాధ్రి రాజమున్

మొత్తము మీద కవికి సంస్కృత భాష యందధికారము నాన్నమేందని తోచును.

పెద్దన బంద-చిత్ర కవిత్వముల పద త్రించినాడు. ఆశ్వాసాంత పద్యాల్లో తన పాండిత్యము తేట తల్ల మయ్యేటట్లు తన పేరు కృతి భర్త పేరు బందించి చక్ర బంధము వ్రాసినారు.

సత్యోపేత సుశీల సోత్కర కమీసం
విద్యాధార వసీ
నిత్యోదంచిత శర్మ మందిర సుపాణి
సుత్య జాకృష్ణామా
సత్యాసాధ నవస్వభూతి రస లక్ష్యాతీర్థ
రీతి జనీ
సీత్యుల్లాస విధాన నమకరీ సత్యమా
జామినీ

ఇందు పోమ భూపీపాల శేఖర వినుత పెద్దనార్య కృతియని యున్నది. ఈ కావ్యము శృంగార రసప్రధానంగా నది చింది కావ్యమందరతలను శృంగార రసోచితమైన శైలికి వృత్తి సంతరింపబడి నది. రసోన్ని పోషించుటలో విశాలాను భావ సంపత్తి నిష్పత్తులు సక్రమంబున తలిసినవి రచనయు విశిష్టమైనది కవి భద్రాదేవిని వర్ణించిన తీరు మనోహరము కావ్యతో దర్శనీయము శ్లాఘనీయము.

కం॥ కటితటుల్ గమన సంచలిత చక్రి
ముల గాం
దగుమాడు యుగళంబునొగలుగాగ
అలిత జాపులు ప్రవాళ స్తంభయుగ
ముగా
కంకము విజయశంఖంబుగాగ
కలికి పాలిండు లొక్కపు గుండు
గిండ్లుగా
వసిడిమై సిరిపట్టు వరివుగాగ
శ్వేత మీవములు వన్నెల చెక్కయము
లుగా
నెలకొన్న నీలి దవ్వరము గాగ
ప్రవళన తురంగ్యములు ప్రేమ పాశము
లును; కాటు
కగుంబంబు జొమవిలు కకుకు చూపు
తూపుగా నాత్మ రథముగా వేపుచూపు
జేయు తమవువరధితుదైవెలిసె మదిడు
భద్రకు రథముగా రూపించి మదనుని
రథికునిగా జేసి కలితతుమలను రథ చక్ర
ములుగా, తొడలను నగరుగా- జాపువు
లను ప్రవాళ నళంబములుగా- కంకము
విజయ శంఖముగ- పాలిండు రథావనము
నకు విదువైపులుండు గుండ్రని గిండుగా
మెడ్డని తనువు నిరిపట్టు వరువుగా శ్వేత
మీనములు వన్నియలచెక్కములుగా-వలు
కలు తుకములుగా- ప్రేమ పాశముగా
కాటున విలివారి జొమవిలుగి విల్లుగా
చూపులు తూపులుగా రూపించునట్టి విధము
పూర్వమందేరి యందు గానము 'సొగలు'
అన్న దేశీయము గమనార్హము కవిక
దన సహనముగాని ప్రాచీ యమున
కెక్కదిరి!

నానార్థముల దృష్టి నిరుకొని "హరి" యను పదమును శ్లేషించి వలికిన కవి పలుకులు ఆసోల్పజమలు

కం॥ ఒక హరి విలిచెన్ మోమున
నొక హరి మధ్యమున నొడిగె నొక
హరి బాలా
నికరగతి నరిగె ననగా నిక నీహా
రికక్కుటుడెవె ని బెలిచూడ్కిన్

కవి యుద్దేశ్యము చెలి చూడ్కి మాహాత్మ్యమును తెప్పుట చివరహరి శ్రీకృష్ణుడు ఈమె మోము నందమున వలచి యొక హరి విలిచిపోయెను (చంద్ర విలాసము) మధ్యమందున నొక హరి యొడిగినది (సింహము వచో విధానమున నొక హరి చిక్కినది (శకము) ఇన్ని హరులిట్టు చిక్కగా నీకి సిహరి చిక్కుటనుబలిమ. ప్రత్యుతవర్ణనతో భద్రాదేవి సౌందర్యాతిశయము వెల్లడి ఐనది, ఆమె మాటమ చంద్రబింబమని- యామె మధ్యము సింహ మధ్యమని- యామె పలుకులు చిలుకల పలుకులని- యామె చూడ్కి హరి నాకట్టు కొన జాలునని వ్యత్యమానమైనది.

మరపురాని పాత్ర

ఈ కావ్యమున కథనతికిని పకటాయ మానమైన పాత్రము శుక పాత్రము నైష ధమున నొక హంసమున్నది వింగళి సూరన "ప్రభావతీ ప్రద్యుమ్నమున నొక హంసము- కీరమును నున్నవి బేమకూర జాని విజయ విలాసమున నొక కీర మున్నది నెవర-ప్రభావతీ ప్రద్యుమ్నము లందలి హంసముల పాత్రలు పారస్వత లోక విదితములు ఒకదాని యందలిది హంస మరి యొకటి హంసి కీరములకు ప్రాధాన్యమల ము. హంసలకన్న కీరము అల్ప ప్రాణియని ఏ దును ప్రాధాన్య మివ్వలేదని పెద్దన తన కావ్యమున కీర మును నిల్పి దానిని తన యసాధారణ శేమువిలే నూత్న విలసనముగ జేసినాడు. (హంసల వలెనే, విదియు తన కథ నిట్టు ముకుందునితో చెప్పినది

అల్పాంత సత్య పత్రాశ్రమ స్థానమౌ
మేరు శృంగంబు విహార భూమి
సుకృతి గమ్యము విరించి కలాంగనా
పాణి, వంకజాత పరంబు పెంకిపటు
చిర జటామరిణ వర్ణితమైన సుందర
వరసౌమృత ధార పారకంబు
వంకజాక్ష పితామహా-శంకరాల
యాదికంబులు గమన యోగ్యస్థల
ములు
నహచరులు దివ్యమౌనులు నహజగోష్ఠి
హరి కథావళి మాకు లోకైక నాథ
(2.21 ముఖి)

చిలక చిన్న పాడియైనను విందు దీని శక్తియపారము అది.

"ఒకవేళ నుర్వివై నుండి దివ్యుడ బాకి కారకా లోకంబు లేదునట్ల ఒకవేళ వాయుమారోపాతవృత్తివై సూర్యచంద్రుల జాడ దొలిపోవును ఒకవేళ కాలచక్రో పరి స్థలి నుండి దక్షకళాశము అటి సంచరించు ఒకవేళ నవలీల సుదయశైల శిఖాగమునుండి అసాగమును దేదును ఒకవేళ బ్రహ్మాది యోన్నమైన దివ్యలోక విశేష ప్రదేశముల విహారములు నల్పు నట. అటి కీరము భగవానుడగు ముకుం దునకు భూదేవ్యంశయో భద్రకును ప్రేమ సంతరింపగజేసి దానిని వికసనదశకు దేర్చినది తిర్యగ్జంతువైనను విద్యానిధుడ యోటలేతనే దృష్టకెతుడు తన తనయ భద్రకు సంగీతశాస్త్రములు నేర్ప నియమిం చినాడు శిష్యురాలిని పంపితురా లివి జేసి యదనున యనువు మెరసి మనసు నెరగి గోవింద లగ్నమానసయని అన్మంతిగా జేయనమకట్టనది. ఒక శుభ వసరమున ప్రియురాలి (భద్ర) గుండె నలపు నిలువును జేతనలటు కొని ము కుం దు నికడకు పయన మైనది. యదువంశ చక్రవర్తి యిందు దిచ్చిన సుందరోద్యానమున విహరించుచు నేకాంతమున నున్నతరి త్రాలి వందన మొనరించి తన వృత్తాంతము వివరించి ప్రకృతమున విలసినది. భద్ర వృత్తాంత మును బహు రక్షగా వల్లించినది కృష్ణున కనుగుణముగా నామె పెరిగినదని వినియించినది "కృష్ణప్రభాభ్యాప్తి కేశ వేషంబు విదు విలాసము ముఖవేశము నను..... భద్రస్వామి కడ కరిగి నప్పుడు తన మాటలుగా చెప్పుకున్న మాటలను పోతనగారి "పందార మక రంద—— యిత్యాది పద్యమును తలపు నుంది తుచ తప్పక ప్రాణముగా భక్తి యొప్పిపడ

సీ॥ మందార కుందార విందార తమి
రింద
బృందంబులు ఉమనె కొరెంద పొదకు
దామన పొమావ సీమా నట దనూన
మాన పొకము బోనె జాన పడకు
నహకార నహకార బహుకార నుబ కీర
వారంబులు గనునే తుతూర విభ్రాతి
నూతన ద్యోత జీమూత నీత ఉలిత
జాతకం బెగునే నూతి కడకు
గీ॥ దేవ! కావక పొందర్య దివ్యమంగ
ళాంగ శృంగార సార సుధాంబురాశి
నలుమకొని యున్న వారు దేతోంబు
జాత
మిత్ర గింపుచు మరిగ న; మిందిరేశ-
యని వలికి జానామెకు నిలిచి శాస్త్ర
ముల బోధించియు. బాల మౌగ్ధ్యంబును
బాపలేదు అందుకు నామనుడు జనిదీన
నదనంగ శాస్త్రనియతిని పొందనుడు జేయు
మని పెన్నుని పిడిసది

గీ॥ నేను సొంగ శాస్త్ర నిపుణ గా
జేసియు
బాలు మౌగ్ధ్య మడుపవ జాలనెగ
నివనంగ శాస్త్ర నియతి నిరతనైనడ
జేంశారి ప్రాధాన్యియంగలవు

యని మనసునకెక్క మాటాడిశృంగార రస ప్రవహముగా శౌరి మనస్సును లాగ కొనుచున్న చిత్రచిత్ర గతుల మాటాడ మొదలిడినది

చం॥ లలిత మలించుపుంగు చవిలాస
సగం బధరామ తంబునుం
గళ శుక శంఖమునీ పహిత కైశ్య
పయోరము నాలి సంబరము
బలరు విరుదు దీపియ కరాంబుధి
మహోంబుజమైన అమినీ
కలిత వయస్సుధాంబునిధి గలువివార
మొనర్పగాహారీ!

భద్రాదేవి వయస్సును పాల సంధ్రి ముగా బోల్చినది సంధ్రమను పోలె తిరిచుటకు చంద్రుడువసరము. ముక చంద్రుడున్నాడు సంధ్రమున గటనట నగములు దోవలెను కుచ నగము లున్నవి అధరామృతంబును నున్నది శంఖము లుండవలె గళ శుక శంఖ మున్నది పైన మేమమాలికలున్న నది యొక పొలగు కైశ్యపయోధరములున్నవి నుది-నాభియనది సెడిదిర దీపికావలెను విరుదు దీవి ప్రత్యక్షమైనది. కరాంబుధి మహోంబుజములు నెలవు జేసి కొన్నవి అట్టి మనోహరమైన కామినీ వయస్సు ధాంబునిధిని గలువి విహార మతి సుంద రము. అందుకే యట్లు శుకవ తంనము బల్కినది.

విష్వక్సేనావతారమున వెన్నునకు బోధితయ నము గందు కాని కృష్ణావతారమునందు లువ్రమైనది సాధారణమగు నిరవట్టు వరపేళ రణ్ణ వెన వ్రతి కాని "భోగి శయ్యము కామిని యందే లభ్యమగునట్లు దెనినది వెనుకటి భోగమువుతాగంబును

కం॥ తడుటి లావణ్యాంబుధి; వరిలు
వరి వీదిరోమ వల్లి పణిపై
మరి నీవు వసుశించిన, హరి తొలిది
భోగశాయివగుడువు నుమీ!

తడుటి లావణ్యమను సంద మున వరిలు వరులను వీదికలవైగల రోమ వల్లి యను పణిపై పరుగున్న వెనుకటి భోగి శయనత్వము నిద్రించునట ఆదిశ్యంగార నన్నివేళ మిందలివర్ధితమైనది తిరిగి భద్రను బెద్దాదితేనే గాని భద్రాన్వితుం డవు గావని నిర్దేశించినది.

"రమ్మ మా నగరికై, కొమ్మ మా చిన్నముద్దుగుమ్మను రతియే
నుమ్మధువనమునలే! లెమ్మ వేగమ్మ
యువతీర్త్వ లామదవా"

యని యువతులకు నీవే తగినవాడవి వచ్చి మా కొమ్మను గైకొమ్మని నీవు మదనుండవైన మా ముద్దుగుమ్మ రతివం దిది లెమ్మనినది ఒకవేళ యింతవినియు శౌరి బాలపై బాలి పెరుగి తన నగరికి వచ్చునో, రాదో యని అతడు రాకున్న బాల పడు బాధలను మధురమధురముగా బదులు పల్కినది

సీ॥ వలుమారు చలముదే బదతి నేలక
యున్న
బలుమారు చలముదే బదలు నమ్మ.
నతినిందు కళలంటి రతుడ దేల్పక
యున్న
ఇక నిందు కళలంటి బడియు నుమ్మ
కొమ్మపైయ్యర గూర్మి నిల్పకయున్న
గమ్మ పయ్యార నాని కందు నుమ్మ
మధురాధర మొసంగి మగువ బోవక
యున్న
మధురాధర చితాప్తి మనలు నుమ్మ
గీ॥ జెలువ బహుళవు తమిం జక్కి వెరచు
నుమ్మ
మీరు రాకున్న తాపంబు మీరు నుమ్మ
రమ్మ నలి కూడి తిరమ్ము నుమ్మ
శౌరి

యని శేష పాగల్కంబునం గూర్చి పలికి విరహ విధముల వివరించి 'జెలువ బహుళవు తమినిశాంతి చేయకున్న విరహ బహుళవు తమినిం జక్కి వెరచు'నన్నది మీరు రాకున్న తాపము మీరుట కాయ నున్నది. తాపము మీరిన ఎమగునో యర్థము జెనికొనవలయును. అందుకే నళ భూరిమి చలముకాదు స్థిరమైనది. గట్టదన్నది రమ్మన్నది ఇట్టు సరసదోర జిని మాటాడిన శుకము తదనంతరము శాకువున మాట్లాడును శౌరిని యాటాడం చును ఉటాడినును నీవిది వరకు జేను కొన్న పెంద్రిందన్నియు ఒక పద్దతులేనా ఎవరికి నమ్మత మొదగూర్చినవి

"ఇందువు లొప్పిదైద్యునకు బాలిక నియ్యగ- బిల్వకేగియున్ బందులదోలి... వ్యర్థిలించి నీపై మనసైన భోజనుతను ఉత్కృతిని పెంపొదిపిని శమంతకమణి కొఱకు గుహను జొర నందు బిల్లుకము తన కొమరిత నివ్వగెకోంటివి తానూర కవాడు బిడనందుకు-తత్పాత్రియశ్చిత్తార్థము స్నాతజతు తన తనయ నివ్వగైకొం టివి. కాలింది తోలో నొక బాలిక గనంబడ దానిని వెంటబెట్టకొనివచ్చితివి సోదరుల కథము లేకున్నను చిత్తస్థన గాదిలి నుతను "మిత్రవింద" నివ్వ గొంటివి తాను నాల గాను గొల్లయినను వృషమల బట్టుమని వేడ తానిని గట్టి వాగ్దత్తిని చెల్లాము జేశకొంటివి ఈ తీరులన్నయు చెప్పకోదగినవేనా? ఒకవేళ నీకివివరిని యీ విహారము మాతమట్లు ఉరుగదు నిశ్చయముగ జరుగును ఈ వివాహము

"అందు విరోధపడి వనపాలి మ్మగా
శతో గొంపుకొనాతో
బందుత గాదు. రోపు జను బామిని
రెచ్చుటలేదు దేహసం
బంధుల పీడ బోదు పనిమాలిన యం
కుశరాదు "మంచిదొ
బాంధ మో యదురూలము కృపామతి
మానం బెడిపయాదినన్
అని కొంచెం దియదలచి మానతిని
బెడదాదినటయిన నీకు మంచి బాంధవము
లభించినట్లగును పూర్వము లన్నింటి
కంటె యిది మెడగనవిచారనిల్ల బలికినది
సర్మగర్భపు మాటల నాజెముండెలిసినది
శౌరికొక్క తాకు తానది నుంత విరిశ
నాయకు బోడనూపినవి

శౌరికి బ్రిదపై మనముబదగుల్కొన్న దని, తన యత్నము వలించినట్లే యను కొని, తనకవనరము చిక్కనదనుకొని తానంక గద్గదై బిగిగిసికొని

"అయ్య నీవంత దేవుడవ పెన గాని
దెలువ నిలువెత్తు దనముం బోసినను గాని
వనిత మీయూరు కనివించుటారు గాదు
వారి యూరనే బెడాడవలయు మీరు"

నని మీకింత దేవుళయినా నరియేగాని జెలువ నిలువెత్తు దనముం బోసెద మన్న ను నిదివరకటి మాదిరి, మీ యిందికి గనికొని పోవలేదుగాదు మీరే వచ్చి సంతజముగా పెండ్లి గావలెనని యాదేశించినది పైగా "తలిదండ్రులను నీపై భక్తి గలవారె బంధువులు మిమ్మనాది దేవునిగాబూ జంచువారె. మీ వియము మిమ్ము మన సారి ప్రేమించినది కకుక మీరు భద్రతో వివాహము కావటము లాల మంచిది నుల భము" నః గుటు రట్టు జేసి తిరిగిలావింత మాట్లాడియు నేమి యెరుగని దానివలె

"ఇంతయు విన్నవించి తెనింతమీద
వారి భాగ్యము దేవరవారి చిత్త
మెక్కవలుదెల్ల మీకు నేనెంతనుమ్ము
సర్వలోకైక భావజ్ఞ సార్వభౌమ"

పక్కకు జరిగినది "సర్వలోకైకభావజ్ఞ దారత్వము

గాన గనిపించిన పమింపుమని నెనిట్లు మాటలాడుటకు నిమిత్తమాత్రుడవనే, సర్వాధి కుడవు. సర్వేశుడవు, నీవే" యన్న యర్థింపు ఇంక భావనిలిదముగ మాట లాడుచు దీ శుక రాజము ఎదిరి మన మెరుంగుటలో దిట్ట. "ఎంతో తడవోర్చి శమ కోర్చి వే చేసిన దంతయు చేసితిని. చెప్పవలసిన దంతయు చెప్పితిని నాపాత్ర ముగిసినది ఇంక దేవర వారి చిత్రము వారి భాగ్యమన్నది ఎంతటి గడునరి? లోకత త్త్వమును జీర్ణించుకొన్నది యవోలె నున్నది

చిట్టచివరకు పరమాత్మునిచే
కం॥ శుకమా! ఎదన నధ్యశకిం
శుకమా! మితలోర తుతితశుక
మాగదుదం
శుకమా! తనుడుచిరత్వాం
శుకమా! మామకమ్మనోజ్ఞ సూర్యాం
శుకమా!

కం॥ నీసత్పదినందారిత నీసకలాగమ శిఖార్థనీయమీలవిలా సానకి నీకు తగునో, భూసురతోకాలి మిత్యముగ శుకమ్యాంశ" యని భోగదించుకొనినది "నన్నెలల బాలికకుగూర్చినవో విచార సుందరగుణ సారదా! మృదుసుధానమగీరమా! ముదు గీరమ్మా" యని ముదుముద్దుగ పేరించు కొన్నది. చి తలేఖనమును వేర్చిన దిట్టయా టలే బంధురముగ భద్రాచిత్రమును గీసి తెచ్చియాయించి మరులదికిముగ లెంచి. కొంత తడవాతని విరాళినిదమాషాగా జూసి బహుమానించిన నగధరుని వెంట ద్వారకకు బంపించి; యతడిచ్చిన "పారి జాత మమమ్ముల హారమ్ము"ను శేకయ పులిని భద్రకుంజేర్చి-యామెకును వలపు లెంచి 'భద్రామాకుందుల' విహారమును జరిపించినది. ఈవిధముగ నీముకుంద విలాసమున' నీకుకవతంనము' ప్రాము ఖ్యతబడినినది దేని యేపంచిది నూత్న వాదానికర గతి మరియందును గనలేము

కవి ప్రారంభమున పట్టిన యాశయము పూర్తమైనది. ఈ ముకుందవిలాసరచనతో నాకనికి చెరగనికీర్తి నిలిచిపోయింది.

"పలుకులరీతి యర్థముల భింగి రసం
బులపింపు భావపుం
జెలువము లాశయంపురుని శీలపుతిరి
ప్రకాడీమారమల్
లలిత చమత్కృతుల్దగు నలంకృతు
తుంగని పత్కవీంద్రులన్
(ము వి) మెలకువగాంచి భూసురులు
మెచ్చినవిద్యలు విద్యలౌగదా!
అన్నవద్యముసార్థకమైనది

ఏవంవిధ గ్రంథమిదివర కెన్నడో ముద్రితమైనది. ఇప్పుడదనుకవ వగువగ్గెయిన ప్రతులు దొరుకుచున్నవి. అభిమానము, శ్రద్ధచూపకున్ననిది క్రమముగ నశించి నమ నశించవచ్చు. ప్రఖ్యాత గ్రంథాలను 'పునర్ముద్రణ' చేయవారి గ్రంథాన్ని ముద్రిస్తేలోచేమవుతుంది అందుకే రమణీ య గ్రంథ మొకటుందని బాటివెన్నునందుకి యీ వ్యాసముద్దేశింప, ఇదినది.

ఏప్రిల్ ఫస్ట్

(8వ పేజీ తరువాయి)

కమించరూ!" అంది

తన ప్రాణంతా పాడయినందుకు ఒక విధంగా సంతోషించాడు అంతలోనే వసుంధర "మిస్టర్ శేఖర్! నిజంగా నిన్న మీరు అర్ కె గారికి చెప్పారా? అబద్ధాలు చెబుతున్నట్లు మీ కళ్లే చెబుతున్నాయి లండి నిన్ను ఏ పిల్ఫూల్ చేయాలను కున్నారు కదూ!" అంది గద్గదస్వరంతో విన్నాడు శేఖర్.

"నేను నిరిమాకని బయ లేరాను అప్పుడె మాతమ్మదొచ్చి పబ్లిక్ గార్డన్స్ కెళ్లమన్నాడు. నేను లాసనా?ను. నాతో బాటు రాకపోయినా పరవాలేదు గాని ఎవరెనా నిలిచారని ఎక్కడికీ వెళ్ళి ఏ పిల్ఫూల్ కాకు అన్నాడు వాడు సరదాగా అప్పుడనివించింది. నను, పూల్చి దయదానికి మీరు రమ్మన్నారేమో నని ఒక వేళ మీరువచ్చి నేను రాకపోతే నేను పూల్ అయ్యేదాన్ని మాతమ్ముడి సుదన ప్రకారం మిమ్మల్నే ఏ పిల్ఫూల్ చేద్దామనుకున్నాను అందుకే రాలేదు మన్నించరూ!" అందివినయంగా,

అది ఏ.టూ.జెడ్ అంగమాతిచెట్టి కోపం వచ్చినట్లు అవతలికి తిరిగి కూర్చున్నాడు "కోపం వచ్చిందా? ఏ పిల్లో ఎందు కంది కోప? ఒకవేళ మీరే నన్ను పూల్ చేసినట్లయితే మీలా బాధపడేదాన్ని కాదు తెలుసా?" అంది శేఖర్ భుజంమీద చేయి వేసి ఓదార్చుగా.

వసుంధర శేఖర్ మీద తనచేయి వేసి గట్టిగా నవ్వేశాడు శేఖర్

"నీమీద కోపమనుకుందా? నో... నో... అసలు నిన్ను ఫూల్ చేద్దామనే రమ్మన్నాను నీవు అక్కడికెళ్లి ఎంతబాధ పడ్డావో అని నేను బాధపడ్డాను రాత్రి నిద్రపట్టితే... నీ చిలిపికళ్ళమీద ఒట్టు ఇంకా ఎవరూ ఫూల్ కాలేదుగా!" అన్నాడు గడ్డిసితేపుతున్న వసుంధర చేతిని నొక్కుతూ.

కలకలా నవ్వింది వసుంధర.

• • •

"సార్! లెటర్ అన్న మూర్తిపిలుపులో గతం లోంచి వ్రస్తుతంలో కొచ్చాడు మూర్తిచ్చిన ఉత్తరాలచూసి, సంతకం పెట్టి పంపించేశాడు

ఈరోజు వసుంధరను విడంగా ఫూల్ చేయాలి. "త్వరగారండి సినిమాకెళ్దాం" అంది అపినుకు బయల్దేరుతున్నప్పుడు పైన నడుతూ

[illegible] పలువిధాలనేదని చెప్పి. అతడు తాత వెంటనే యింటికెళ్లి కోపతో అలిగిన వసుంధర ముఖాన్ని తనివితీరా చూసానమనుకున్నాడు మనసులో.

ఇళ్లకుముందు ఫూల్ చేయడానికి వీల్లేక పోయింది గనుక ఇవ్వరుచెలానని బుజ్జ గించవచ్చు అనుకొనిసివ్వుకుంటూ పైకొచ్చు చూస్తున్నాడు. అయినా మనసు మళ్ళీ భూతకాలానికి పరుగుతీసింది

• • •

పైస్కూల్లో చదువుకుంటున్న రోజు లవి. ఏ ఏప్రిల్ వస్తున ఏమేస్టారుని ఫూల్ చేయాలి అన్న నమన్న వచ్చిందికాలా లెక్కల మేస్టారును ఏ ఏప్రిల్ ఫూల్ చేద్దాం అని లెక్కలంటే అసహ్యమైన విద్యార్థి నపోకి చేయగా తెలుగుమేస్టారును దేన్ని అయన అనువుగా ఏదైనా చెప్పేసాడని ఒకవద్య గెయాక్షమాని నపోన్ చేశాడు

"మనము ఏ ఏప్రిల్ ఫూల్ చేసినా యిరి శేదకాకుండా, మనలో ఒకరిలో నూమాన్ అయ్యే సెన్సుమేస్టారు హరినాథ్‌గారిని ఏప్రిల్ ఫూల్ చేద్దాం" అన్నాడు శేఖర్ తన బృందంతో. అందరూ శేఖర్‌తో ఏకీభవించారు.

ఆరోజు రెండవపీరియడ్ జాగీగుండంది అందరూ కాసులో నిశ్శబ్దంగా కూర్చో బెట్టి శేఖర్ వెళ్ళాడు సైన్సుమేస్టారు దగ్గ రికి గాజరా నటినూ.

"మేస్టారూ! రాజుకు తలమీద పెద్ద దెబ్బ తగిలిందండి. క్లాస్ పీరియడ్‌కదా అని రాజాకృష్ణాలు సినిమాలోలా రెండు కరలతో తమాషాగా యుద్ధం చేసున్నాడు పొరబాటున కృష్ణుడ్రర రాజుతలకు తగి లింది. రక్తం కారిపోతోంది త్వరగా రండి మేస్టారూ!" అన్నాడు.

వస్టెయిడ్ ఆవరేటన్ తీసుకొని బయల్దేరా డాయన.

శేఖర్‌కు గుండెల్లో దడ మొదలైంది ఆయన నిండెలెనుకొని ఏమంటారో ఏమోననని పెద్ద పెద్ద అంగల్లో లోనికి ప్రవేశించిన హరినాథ్‌గారు బోర్డుమీదున్న అక్షరాలను చూసి ఆశ్చర్యపోయారు

"ఏ ఏప్రిల్ ఫూల్" అని తెలుగు, ఇంగ్లీషు హిందీలలో వ్రాసివుంది.

విషయం తెలుసుకున్న ఆమేస్టారు "అమ్మా, గడుగ్గాయిలు" అని తనకాలేజీ జీవితంలో జరిగిన విశేషాలు నన్నిందినీ ఆ పీరియడ్‌లో చెప్పారు.

ఆమేస్టారిప్పుడు ఎక్కడున్నారో అను కొని బాబీవంశ చూశాడు. నాలుగయింది వెంటనే యింటికిరింగ్‌చేసి ఆలస్యంగా వస్తానని ఇన్స్పెక్షన్‌వుందని వసుంధ రతో చెప్పాడు

అర్ధగంటతరువాత యింటికి బయలు దేరాడు శేఖర్ వెళ్ళుతున్న తరువాత మొదటిసారిగా వచ్చిన అవకాశంతో వసుంధరను ఏ ఏప్రిల్ ఫూల్ చేయడానికి ఏప్రిల్ మొదట తేదీన

కవిపరిచయము

"కవికోవిద" అష్టకాల సరిసింహరావుశర్మ

ప్రవతావృతిని జీవితమ్మ గదనంగా నీకు శక్యమ్మొన
శక్కవుల రాజులు వారి పోషణలు
సత్కావ్యోత్పత్తిన వ్యాప్తి
యుల్ ప్రవరంపుని బహుమానములు
ధరణి నెప్పాత్రినిం గన్నించునే
కవియె పుట్టుటకన్న కీడెలుగ లోకం
బందు వేరే స్థితిన్

"కవి కావ్యంబును కదగా వినివిహో తక్కర్వంబనే ఆంచు బూదపలినాడులేదు" అనుచు "కవికోవిద శ్రీ అష్టకాల సరిసింహ రావశర్మగారు అలాగ్య సత్కవుల దెన్నమునుగాంచి వరణాసు నొందిరి కాని: అలనాటి రాజులవలె కవుల నెవ్వ రాదరించడము లేదని కవిగాదు బాధ పడనక్కరలేదు విలయని రసహృదయులైన వలు నేడుగూడ కవులను సత్కరించుచున్నారు రాజుల కాలమునకన్న నేటి కాలమునసే కవులు స్వేచ్ఛగా కవితలను వెలయించుచున్నా రనవచ్చును

"ఏకోరసః కరుణ ఏవ" యను శ్లోకమును భవభూతి వాయుచు "కరుణ రసముక్కటియే రసము. అనుమావర బుద్ధిన తరంగ రూపములతో గానబడునట్లు నిమిత్తభేదము వలన నాకరుణమే భిన్న భిన్నముగా గానబడును అనుగా లోక మంతయు శోకవయమని తాత్పర్యము

అట్టి కరణారసపూర కవిత్వమును వివిధ శీర్షికలతో "కవిత వివంచి" యను కావ్యమును బావిరి "తలి (పేమకనొదని తనయుని దుఃఖము జూసికేవి బాష్పపూర జమను, జనని గాంధారి హృదయ వేదనమును. కృష్ణుడిని స్వేదబిందువును. బౌకీసరి గిటూర్చును. బాలని వేతనమతో జీవితము గడుపు అధ్యాపకుని కలతను, కాంతుని కన్ను నన్న విడగావలు గానేడు బాడు నేడు ఛీ మంతుల దేవ: కాలగత మాతెనొ నీదయ నన్నగిలెనో!

చిత్ర కవిత్వము నందు పీఠి మిందు, బంద గర్భ కవిత్వములు తానిరి, మచ్చు నకి ద్వ్యక్షరీ కందపద్యమును గాంచుడు.

మనసము మానను నమనము నను నానా నామ మానసను మనసినమా! నిను మనమన నమ్మిన మన్మనమున మను మున్ను మిన్నమా మనమెన్నిన్

"ఉరు కముండు అను శీర్షికలో నొకటి వచ్చుచున్నదా: దివ్యమ వచ్చ విలు నర్థముగం లోటయున్నాడు మెచ్చు గాచు

బుచ్చిగాడిచ్చుగుదిన పొట్టిపడుగు.
చిత్ర మెత్తిగా బలిం జేరవచ్చెనేమి
వేదవాణిని తిన రసనాంచలముపైవి శ్వ
మింపదమనకై యేటు లాహ్వానించుదు
న్నాడో చూడుండు

గర్భస్థుడై యుండగా జీవు మది లోనం
బరమాత్మరూపంబు వరంబులేసి
భూపతనుడైన బుడుత శిరోనాళ
మునం జేరి శివ్యమంచనుటం దెలిసి
మూడవనాడి వెమ్మోమును దిల కించి

తలిని గుర్తించుచెల్లం దెలిసి
శ్రీకారమున భువదాకారము జూపి
విశ్వాన పేదాంగ పేద్యుజేసి
దినదినంబిట్టు తీరిక గనంగ లేక
నడంపరానటి యవ్యక్తమైన ప్రేమ
ఖనుల కొంజకై క్రమంబి విశ్రాంతిం
గానవి

ఉమ్మ! నాకిహ్యం గొంతతాలమ్ము
నిలువ!

వీరి మాతృమూర్తి "ఇరువదిని యొన్నిదే తుల వయస్సున నే దివంగతురాలయ్యెను. "పదునొకం దేండవానిననులవి దురంత విషాద వార్తిలో వరలెను అనియు నుత వర్తన గాందని నీదుశోకమే శిక్షిం చినంచి భూపమున నృత్తి యొనర్చి విధాత నాను దిన" అనియు నుడివిరి.

"దగ్గఱఁజేరి యెత్తుకొని జాతు లు దివ్యలు గిన్నెలొన జాలు గు ను జేర్చి. చూడుమటు సుగును గోరదుచంద మామయే. నిగ్గులలేక యంచు నటు చిత్ర ముఁజేరఁగ నోదు విన్నా నాజుగ్గులు నిండ బువ్వనిది పోషణ నేసితివమ్మ" యనుచు పలువిధముల తన కన్నతల్లిని దలచుచు వ్రాసిన పద్యాలు కలకు హృదయాలను సైతము కరిగించు నట్లుగా నున్నవి.

నంచిత్వం వేదనమ్మను శీర్షికలో
సీతను గూర్చి
రావణదావ వహ్నినల రాదుట
మాన్పఁగఁ బూని క్రమ్మెనా!
దేవవిరోదిరంబకము లేఁబుడిందఁగఁ
జేయ మూఁగెనా!
రావడి సేయ రాక్షస శరంబులఁ
దన్నదకుండఁ జేయనా!
దేవి: త్వదీయవేణి విడదీసితి వేటికి
తెల్పుమమ్మరో!

కన్నుల నీరు గార్చుకు మనియు అని కాలువలె పవహించి వారిదిలోఁజేరి రామ వుని రాకకు సద్ధముగా నిల్చుననదము చిక్కిలి జాగరర్యితమై యలరారనని

అందుఁడో ధృతరాష్ట్ర కాలివగుట, మూడులోనూర్యురకు మాతృమూర్తివగుట ధర్మదేవత మీవెపుఁ దనకుంబ పావపే గాక! నీదు దౌర్భాగ్యమమ్మ అనుచు గాంధారి నోదార్చిన తిరు బాగుగానున్నది

"భాంద సాకోశము" శీర్షికలో
కొట్టుమిగానఁ బెట్టుటొక మోటఁట,
ధోవతిఁ గట్టుమో
టఁకన్ జుట్టెగాళిగూర్చునఁట
శ్రమనా బరి యు తరీయమన్
గట్టినఁ గప్పినన్ దెగుఱుగలు నటం
దవి సంప్రదాయమున్
పట్టినిగొట్టి పూర్వమగు మార్గము విట్టిరి
వి వసాయకుల్.
స్నానము సంధ్యమానిరి ప్రసన్నముగా
హరిపూజ సేయుటల్
మానికి పైల మంచి పడి మాటకులేక
శుచిత్వ సంపదన్
గానరు. భోజనంబుల శృంగాలమలట్టుల